# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

నెం.పి.ఎ.సి.యస్/హెచ్ఆర్/2025-26 తేది:01.11.2025.

## రివైజ్డ్ సర్క్యులరు

విషయము : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములయందు హెచ్.ఆర్.పాలసీ ప్రకారము నియామకములు మరియు సక్రమముగా లేని నియామకములను నిరోధించుట – గురించి.

సూచిక:
1. G.O.Ms.No36 & (Coop - IV) Department, తేది. 01.03.2019.
2. Rc.No.123/20219/C3, జిల్లా సహకార అధికారి కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి సర్క్యులర్, తేది. 20.08.2025.
3. Rc.No.66/2023/C, జిల్లాసహకార అధికారి NTR జిల్లా విజయవాడవారి సర్క్యులర్, తేది.09.09.2025.
4. DLEC సమావేశపు తీర్మానము నెం. 7, తేది. 14.10.2025 గలది.
5. కేంద్ర కార్యాలయ సర్క్యులర్ నెం.పి.ఎ.సి.యస్/హెచ్ఆర్/2025-26, తేది:31.10.2025.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల యందు చేపట్టు నియామకములకు సంబంధించి అనుసరించవలసిన విధి విధానములను స్పష్టముగా సూచిక 5 దాఖలా తెలియజేయుట జరిగినది. సదరు సర్క్యులర్ నందు G.O.Ms.No36, అగ్రికల్చరల్ & కోఆపరేషన్(Coop - IV)డిపార్ట్‌మెంట్ తేది. 01.03.2019 అనుసరించి కొన్ని మార్పులు చేయుచు, రివైజ్డ్ సర్క్యులర్‌ను జారీ చేయుట జరిగినది.

సూచిక 1 దాఖలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల యందు పనిచేయుచున్న సిబ్బందికి సంబంధించి పాటించవలసిన విధి విధానములను స్పష్టముగా తెలియజేయడమైనది.

సూచిక 2&3 దాఖలా కృష్ణా మరియు యన్.టి.ఆర్ జిల్లాల సహకార అధికారులు అన్ని సహకార సంఘముల పర్సన్ ఇన్ చార్జ్ కమిటీలకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము1964 ప్రకారము HR Policyను అన్ని సంఘముల నందు అమలు చేయవలసినదిగా ఆదేశములు జారీచేసియున్నారు. HR Policy అమలులో భాగముగా సంఘము నందు సంఘ ముఖ్య కార్యనిర్వహణాధికారి(CEO) మరియు సహకార సంఘ సిబ్బంది యొక్క నియామకము, బదిలీ, Incharge /FAC, ప్రమోషన్ మొదలైనవి HR Policy నిబంధనల ప్రకారం కేంద్ర సహకార బ్యాంకు నందు గల DLEC కమిటీ చేపట్టవలసి వున్నది. సహకార సంఘ పర్సన్ ఇన్ చార్జ్ కమిటీ లేక సంఘ సి.ఇ.ఓ ఎట్టి పరిస్థితులలోను సిబ్బంది నియామకము, బదిలీ, Incharge /FAC, ప్రమోషన్ల విషయములలో తమకు తాముగా నిర్ణయమును తీసుకొనరాదు. సంఘములలో సి.ఇ.ఓ లేక ఇతర సంఘ సిబ్బందికి చెందిన పోస్టులు ఖాళీలు ఏర్పడినప్పుడు డి.సి.సి.బి నందు గల పి.ఎ.సి.యస్ హెచ్.ఆర్ సెల్ వారికి తక్షణమే వ్రాత పూర్వకముగా తెలుపవలెనని కృష్ణా మరియు యన్.టి.ఆర్ జిల్లాల సహకార అధికారులు తమ సర్క్యులర్స్ ద్వారా తెలియజేసినారు.

సూచిక 4 దాఖలా తేది. 14.10.2025న జరిగిన DLEC సమావేశము నందు సంఘములో జరుగుచున్న అనధికార నియామకముల గురించి చర్చించుట జరిగినది. పి.ఎ.సి.యస్‌ల నందు సిబ్బంది నియామకము, బదిలీలు,Incharge /FAC మరియు పదోన్నతులు వంటి నిర్ణయములు జిల్లా స్థాయి సాధికారిక కమిటీ (DLEC) ద్వారా మాత్రమే జరుపవలెనని పర్సన్ ఇన్ చార్జ్ కమిటీలు మరియు సంఘ సి.ఒ.ఓలు స్వయంగా పైన తెలుపబడిన విషయముల నందు నిర్ణయములను తీసుకొనుటకు ఎటువంటి అధికారము లేదని తీర్మానించుట జరిగినది. అటువంటి చర్యలు అనధికారముగా మరియు చెల్లనివిగా పరిగణింపబడును. పి.ఎ.సి.యస్‌ల నందు సిబ్బంది ఖాళీలు ఏర్పడిన సందర్భములలో సంబంధిత వివరములతో వెంటనే DLEC Convener నకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను మరియు నకలును PACS HR Cell నకు పంపవలెను. తద్వారా సదరు అంశములు DLEC సమావేశము నందు చర్చించి తగిన నిర్ణయమును తీసుకొనుట జరుగుతుంది. **ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములయందు G.O.Ms.No36, ప్రకారము తేది. 01.03.2019 తదుపరి చేపట్టు నియామకములన్నియు అనధికారమైనవిగా పరిగణింపబడునని తెలియజేయటమైనది.**

కావున, అందరు బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు, సూపరువైజర్లు మరియు సంఘ పర్సన్ ఇన్ చార్జ్ కమిటీ వారు మరియు సంఘ సి.ఇ.ఓలు పైన తెలుపబడిన అంశములను గమనించి సంఘముల యందు HR Policy పటిష్టముగా అమలుజరుగులాగున చర్యలు తీసుకొనవలెనని ఆదేశించడమైనది.

డి.యల్.ఇ.సి కన్వీనర్/
ముఖ్య కార్యనిర్వహణాధికారి

టు:
జిల్లాలోని అన్ని పి.ఎ.సి.యస్‌ల పర్సన్ ఇన్ చార్జ్‌లు, ముఖ్య కార్యనిర్వహణాధికారులు.
" " బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు మరియు సూపరువైజర్లు.
" " డి.సి.పి.సి కార్యాలయములకు.

నకలు : అందరు ఎ.జి.యమ్‌లు, డి.జి.యమ్‌లు మరియు జి.యమ్‌లకు.
మూడు జిల్లాల DCO/DRలకు సమాచారము నిమిత్తము.

Scanned with OKEN Scanner